క్లుప్తంగా

కలెక్టర్‌కు సన్మానం



కలెక్టర్‌ను సన్మానిస్తున్న టీఎన్‌జీఓ నాయకులు

నల్లగొండ టౌన్ : ఇటీవల కలెక్టర్‌గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన నారాయణరెడ్డిని శుక్రవారం టీఎన్‌జీఓ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు సంక్షేమ పథకాలను సక్రమంగా ప్రజలకు చేరవేయడంలో కీలకపాత్రను పోషిస్తున్న విషయాన్ని విస్మరించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు నాగిళ్ల మురళి, జిల్లా ప్రధాన కార్యదర్శి జే.శేఖర్‌రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షుడు చేపూరి నర్సింహాచారి, డీవీ రాజు, ఆకునూరి లక్ష్మయ్య, భిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్

మర్రిగూడ: మండల కేంద్రానికి చెందిన పందుల శ్రీనివాస్‌గౌడ్‌ను అఖిల భారత గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ శుక్రవారం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుదెళ్ల వేములయ్య నియామకపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. గౌడ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని శ్రీనివాస్ తెలిపారు.

'ఆదర్శ' లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

మర్రిగూడ: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంఈసీ, సీఈసీ గ్రూపుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఆసక్తి కలిగిన విద్యార్థుల నుంచి దరఖాసులు కోరుతున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.శివస్వరూపరాణి శుక్రవారం తెలిపారు. దరఖాస్తులు పూర్తిగా ఆఫ్‌లైన్ ద్వారా నిర్వహిస్తున్నందున ఆసక్తిగల విద్యార్థులు నేరుగా పాఠశాలలోనే సంప్రదించాలని సూచించారు.

వర్షం కురవాలని పూజలు



బొడ్రాయికి పూజలు చేస్తున్న మహిళలు

నార్కట్‌పల్లి: వాన కురవాలని కోరుతూ శుక్రవారం నార్కట్‌పల్లిలో బోడ్రాయికి నీళ్లు పోసి పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు రాధారపు విజయలక్ష్మీ, ఐతరాజు యాదయ్య, సిలువేరు హేమలత, మాజీ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి, అండాలు, సత్యనారయణ ఉన్నారు.

నేడు బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా

నల్లగొండ టూటౌన్ : నల్లగొండకు నూతనంగా ఏర్పాటు చేయబోయే బైపాస్ రోడ్డులో ప్లాట్లు, ఇండ్లు కోల్పోతున్న బాధితులతో కలిసి శనివారం నల్లగొండ పట్టణంలోని పెద్ద గడియారం సెంటర్‌లో ధర్నా నిర్వహిస్తున్నట్లు బీజేపీ పట్టణ అధ్యక్షుడు కంకణాల నాగిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు.

నేడు నీలగిరి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

నల్లగొండ టూటౌన్ : నీలగిరి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం శనివారం మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం జరుగనుందని, పాలకవర్గ సభ్యులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

పుస్తకాలు పంపిణీ

నాంపల్లి: మండలంలోని కేతపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దాతలు పెరికేటి రమేష్, సురేష్, జగన్, మహేష్‌ల ఆర్థిక సహకారంతో శుక్రవారం నోట్ పుస్తకాలు, షూ, బెల్టులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం మహి త, ఉపాధ్యాయులు విజయలక్ష్మి పాల్గొన్నారు.

సీఎంను కలిసిన లారీ ఓనర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు



ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కొండల్‌రెడ్డి

నార్కట్‌పల్లి : నార్కట్‌పల్లి లారీ ఓనర్స్ అసోసియోషన్ మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు సామ కొండల్‌రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



నల్లగొండ : విపస్య స్కూల్‌లో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు



నల్లగొండ : ఆసనాలు వేస్తున్న మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రాజకుమారి, విద్యార్థినులు



నల్లగొండ : పరేడ్ గ్రౌండ్‌లో యోగా చేస్తున్న పోలీస్ సిబ్బంది



యోగా గురువును సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం
- ఘనంగా యోగా దినోత్సవం

నకిరేకల్ : యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శుక్రవారం నకిరేకల్‌లోని జెడ్పీ హైస్కల్‌లో ఘనంగా జరుపుకున్నారు. వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యోగాతో మానసిక ప్రశాతంత కలుగుతుందన్నారు. కార్యక్రమంలో యోగా గురుజీ మిర్యాల చల్మరాజు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలలో..

నల్లగొండ టౌన్ : యోగాతో ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని నల్లగొండ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజకుమారి అన్నారు. శుక్రవారం యోగా దినోత్సవం సందర్భంగా మెడికల్ కళాశాలలో కేంద్ర సమాచార, ప్రసారమంత్రిత్వ శాఖ పరిధిలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లాక్షేత్ర ప్రచార అధికారి కోటేశ్వర్‌రావు, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నిత్యానంద పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో..

ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ భవనంలో ప్రభుత్వ ఆయుష్ సిబ్బంది, లయన్స్‌క్లబ్ ఆఫ్ నల్లగొండ, పతాంజలి ఆధ్వర్యంలో యోగా విద్యార్థులు, యోగా సాధనకులచే ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎల్‌వీ కుమార్, ప్రసాద్,గట్టుపల్లి అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

విపస్య పాఠశాలలో..

యోగా డే సందర్భంగా విపస్య పాఠశాలలో విద్యార్థులు యోగా విన్యాసాలను నిర్వహించారు. ప్రదర్శన నిర్వహించిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ గోపాల శ్రీనివాసరావు,బహుమతులను అందజేశారు.

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పట్టణంలోని రామగిరి ఆర్యసమాజ మందిరంలో శుక్రవారం యోగా దినోత్సవ వేడుకలు ఘనంగి నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ జీవితంలో ఆరోగ్య పరిరక్షణ కోసం నిత్యం యోగా చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్యసమాజ మందిరం అధ్యక్షుడు బోయపల్లి కృష్ణారెడ్డి, జిల్లా వైద్య అధికారి డాక్టర్ కళ్యాణ్‌చక్రవర్తి, డిప్యూటి డీఎంహెచ్‌ఓ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, రఘుపతి, జొన్నలగడ్డ గోపాల్‌రెడ్డి, శంకర్ పాల్గొన్నారు.

మన ఆరోగ్యం మన చేతుల్లోనే..

ప్రతి రోజు యోగా చేయడం ద్వారా మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం నల్లగొండలోని బీజేపీ కార్యాలయంలో యోగా సాధకులతో కలిసి యోగా నిర్వహించారు. అనంతరం యోగా గురువు రాపోలు వెంకటేశ్వర్లును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్‌గౌడ్, పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, నాయకులు దాయం భూపాల్‌రెడ్డి, పోతెపాక లింగస్వామి, రావెళ్ల కాశమ్మ, మిర్యాల వెంకటేశం, పెరిక మునికుమార్, బోగరి అనిల్‌కుమార్, యోగా గురువులు తులసి పాల్గొన్నారు.

చిట్యాల : ఆరోగ్య సంరక్షణ కోసం యోగా దినచర్యలో భాగం కావాలని డీఆర్‌డీఓ టి.నాగిరెడ్డి, డిప్యూటీ సీఈఓ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం వట్టిమర్తి గ్రామంలోని అమృత్ సరోవర్‌ట్యాంక్ వద్ద ఉపాధిహామీ కూలీలతో కలిసి యోగా వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఏపీడీ లక్ష్మీనర్సింహారావు, ఎంపీడీఓ జయలక్ష్మి పాల్గొన్నారు.

చండూరు : యోగా ఆరోగ్యానికి ప్రతి ఒక్కరికి ఎంతో అవసరమని ఇంచార్జి డీఎంహెచ్ఓ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి అన్నారు. ఆయన చండూరు మున్సిపల్ పరిధిలో పదో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండల ఆరోగ్యశాఖ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో యోగా శిక్షకులు మాదగోని నాగార్జున. సోమ నరసింహ గుప్తా ,కాసాల జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.

మునుగోడు: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శుక్రవారం మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో అదే విధంగా పలు పాఠశాలల్లో విద్యార్థుల చేత యోగా సాధన చేయించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య, జిల్లా కార్యదర్శి బొడిగే అశోక్ గౌడ్, మాదగోని నరేందర్ గౌడ్, కర్నాటి లింగయ్య, పందుల యాదయ్య, కారింగ్ అనిల్ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : నార్కట్‌పల్లి హైస్కూల్‌లో, స్థానిక కామినేని ఆస్పత్రిలో యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు, గుర్రపు రాకేష్, వెంకన్న, రఘుపతి, అజార్ తదితరులు ఉన్నారు.

రామగిరి(నల్లగొండ): నల్లగొండ ఎన్జీ కళాశాల నందు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. యోగా గురువు ఎమ్. శంకరయ్య అధ్యాపకులు, విద్యారులకు యోగా ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా యోగాసన పోటీలను నిర్వహించారు. అనంతరం బహుమతులు అందజేశారు. ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ ఈ.యాదగిరిరెడ్డి, డాక్టర్ ఎస్.వేణు, ఎమ్.వెంకట్‌రెడ్డి, డాక్టర్ ఎస్.యాదగిరి, శివరాణి, సుధాకర్ పాల్గొన్నారు.

నాంపల్లి : మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కవిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నల్లగొండ : యోగా, ప్రాణాయామం సాధన ద్వారా ఆరోగ్యకర జీవనం సాధ్యమవుతుందని భారత ఆహార సంస్థ నల్లగొండ డివిజనల్ సుశీల్ కుమార్ సింగ్ పేర్కొన్నారు. అంతర్జతీయ యోగా దినోత్సవం సందర్భంగా సంస్థ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.

కేతేపల్లి: ప్రతిరోజు యోగా చేయటం వల్ల సంపూర్ణ ఆరోగ్యం చేరటంతో పాటు, ఒత్తిడిని అధిగమించవచ్చునని కేతేపల్లి మండల వైద్యాధికారి అర్చన అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండల ఆయుర్వేద శాఖ ఆధ్వర్యంలో కేతేపల్లిలోని పీహెచ్‌సీ కేంద్రంలో యోగా తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో మండల ఆయుర్వేద వైద్యాధికారి రామచంద్రయ్య, ఆరోగ్య, ఆశా సిబ్బంది పాల్గొన్నారు.

మర్రిగూడ: మర్రిగూడ మండల కేంద్రంలోని కస్తూర్బా, సెంటిమేరీ పాఠశాలలో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో..

నల్లగొండ క్రైం : జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం యోగా దినోత్సవాన్ని నిర్వహించారు.ప్రతి రోజు యోగా చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని ట్రైనర్లు తెలిపారు.

శాలిగౌరారం: మండలంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్నిశుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని పీహెచ్‌సీ, వల్లాలలోని ప్రభుత్వ మోడల్‌స్కూల్, ప్రభుత్వ పాఠశాలల్లో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు.

కట్టంగూర్ : నిత్యం యోగా చేయడం ఆరోగ్యం లభిస్తుందని ఎంపీడీఓ జ్ఞాన ప్రకాశ్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : విద్యుత్ యూనియన్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్‌లో శుక్రవారం జరిగిన ఐఎన్‌టీయూసీ -327 యూనియన్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో బలమైన యూనియన్‌గా ఐఎన్‌టీయూసీ గుర్తింపు పొందిందన్నారు. యూనియన్ నేత అబ్బాస్ ఆధ్వర్యంలో టీఆర్‌వీకేఎస్ యూనియన్ నుంచి సమ్మెట వెంకన్న, బుచ్చిరాములు, కొడిదల శ్రీనివాస్, బాసాని సైదులు, వెంకన్నతో పాటు మరో 40 మంది ఐఎన్‌టీయూసీలో చేరారు. సమావేశంలో ఆసంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఇనుగాల శ్రీధర్, ఎం.సురేష్, అమర్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి సమ్మిరెడ్డి, అబ్బాస్, పాండు, శంకరయ్య, హరిప్రసాద్, కోడిదల శ్రీనివాస్, రామ్మూర్తి, రవీందర్‌రెడ్డి,సంజీవ, వెంకట్‌రావు, నరేందర్, వెంకటేష్, శివ పాల్గొన్నారు.

త్వరలో ఉద్దీపన పాఠశాల ప్రారంభం

నకిరేకల్‌లోని వాసవీ కళాశాల ప్రాంగణంలో ఉద్దీపన ఫౌండేషన్, వీవీఎం ఎయిడెడ్ స్కూల్ ఆధ్వర్యంలో త్వరలో ఉద్దీపన పాఠశాలను ప్రారంభించబోతున్నామని ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ చైర్మన్, ఎమ్మెల్యే వేముల వీరేశం వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక వాసవీ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాఠశాల ప్రచార ప్రతులను విడుదల చేసి మాట్లాడారు. నర్సరీ నుంచి 5 వతరగతి వరకు ఆంగ్ల మాధ్యమంలో ఉచితంగా బోధన అందిస్తామన్నారు. ప్రముఖ విద్యా వేత్త లింగ్విస్ డాక్టర్ కేఎన్ అనంత్ ఆధ్వర్యంలో పాఠశాల నడుస్తుందన్నారు. సమావేశంలో ఉద్దీపన సలహాదారుడు, విద్యా పరిశోధన శిక్షణ సంస్థ ఫ్యాకల్టీ డాక్టర్ ఆర్.మంగారెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

బైపాస్ అలైన్‌మెంట్ మార్చాలని వినతి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి తదితరులు

నల్లగొండ టూటౌన్ : నల్లగొండలో నూతన బైపాస్ రోడ్డు అలైన్‌మెంట్ మార్చాలని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి కోరారు. బైపాస్ రోడ్డులో జరుగుతున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధితులతో కలిసి శుక్రవారం కలెక్టర్ నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ బైపాస్ రోడ్డు అలైన్‌మెంట్ ఇష్టంవచ్చినట్లు మార్చి పేద ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. బాధితుల గోడు పట్టించుకోకుండా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. బైపాస్ ప్లాన్ 3ని వెంటనే మార్చకపోతే బాధితులతో కలిసి పాదయాత్ర చేస్తానన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, బోనగిరి దేవేందర్, కంచనపల్లి రవీందర్‌రావు, జమాల్ ఖాద్రీ పాల్గొన్నారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించం

- ఎమ్మెల్యే మందుల సామేల్



రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

శాలిగౌరారం: విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ హెచ్చరించారు. మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలోని హాజరు రిజిస్టర్, మందుల స్టాక్ రిజిస్టర్, ఔట్ పేషంట్(ఓపీ) రిజిస్టర్‌లను పరిశీలించారు. పీహెచ్‌సీలో 20 మంది ఉద్యోగులకు గానూ 6గురు సిబ్బంది మాత్రమే హాజరు కావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా మందుల స్టాక్ రిజిస్టర్, ఓపి రిజిస్టర్‌లను పరిశీలించి సిబ్బంది తీరుపై అసహనం వ్యక్తం చేశారు. సీజనల్ వ్యాధులపట్ల ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాల్సిన వైద్య సిబ్బంది వృత్తిధర్మాన్ని నిర్వహించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించడం క్షమించరానిదన్నారు. ఉద్యోగం చేయడం ఇష్టం లేకపోతే ఇంటివద్దనే ఉండాలని, మరొకరికైనా అవకాశం కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసి కొత్త సిబ్బందిని నియమించాలని సంబంధిత ఉన్నతాధికారులకు ఫోన్‌లో సూచించారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వినతి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

నల్లగొండ టౌన్ : జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరుతూ టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ నారాయణరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజులో 50 శాతం రాయితీ ఇప్పించాలని కోరారు. ఇతర జిల్లాల్లో రాయితీ కల్పిస్తున్నారని కలెక్టర్‌కు వివరించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు పులిమామిడి మహేందర్‌రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు దోటి శ్రీనివాస్, కార్యదర్శి అశోక్‌కుమార్, పిట్టల రామకృష్ణ, అబ్బోజు మదనాచారి, గంగాధరి వెంకటేశ్వర్లు, గుడిపాటి శ్రీను, రెడ్డిపల్లి యాదగిరి పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాల ఏర్పాటు

సాక్షి ఎఫెక్ట్..



అంబారిపేటలో స్తంభాన్ని ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

శాలిగౌరారం: మండలంలోని అంబారిపేట, తుడిమిడి గ్రామాల శివారులోని ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలో ప్రమాదకరంగా మారిన స్తంభాల స్థానంలో శుక్రవారం అధికారులు కొత్త స్తంభాలను ఏర్పాటు చేయించారు. కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా మారిన విద్యుత్ తీగలు, శిథిలావస్థలో కూలేందుకు సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభంపై శుక్రవారం సాక్షి దినపత్రికలో 'ప్రమాదం పొంచి ఉన్నా పట్టింపేది' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి సంబంధిత అధికారులు స్పందించారు. వెంటనే అత్యవసర పనుల కింద చర్యలు చేపట్టారు. ఒక్కరోజులో సమస్య పరిష్కారమయ్యేలా కథనాన్ని ప్రచురించిన సాక్షి దినపత్రికకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణ సిద్ధాంతకర్తకు ఘన నివాళి



జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విష్ణు



గట్టుప్పల్ : తేరట్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో..

మర్రిగూడ: తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ అని దామెరబీమనపల్లి ఎంపీటీసీ సిలివేరు విష్ణు అన్నారు. శుక్రవారం ఆ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తొలి తరానికి ఊపిరై మలి తరానికి మార్గదర్శిగా తెలంగాణ ప్రజల గుండెల్లో జయశంకర్ నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో అంబల్ల రవిగౌడ్, సిలివేరు గిరి, కర్నాటి శివగౌడ్, దోమల నరేష్ పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్‌కు నివాళి

చండూరు (గట్టుప్పల్) : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతిని తేరట్‌పల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదావత్ లచ్చిరాం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహ, రాణి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎంజీ యూనివర్సిటీలో..

నల్లగొండ రూరల్ : తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య జయశంకర్ వర్ధంతిని శుక్రవారం ఎంజీయూలో ఘనంగా నిర్వహించారు. జయశంకర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంజీయూ రిజిస్ట్రార్ అల్వాల రవి, అధ్యాపకులు అంజిరెడ్డి, ప్రేమ్‌సాగర్, ఎంవీఎన్ రెడ్డి, హరీష్‌కుమార్, స్వప్న, సైదులు, సుధాకర్, శంకరయ్య పాల్గొన్నారు.

అద్దె భవనంలోకి పంచాయతీ కార్యాలయం



గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద డీఎల్‌పీఓ వెంకటేశ్వర్లు, అధికారులు

కేతేపల్లి: మండలంలోని గుడివాడ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని అధికారులు శుక్రవారం ప్రైవేటు భవనంలోకి మార్చారు. 'శిథిలావస్థలో పంచాయతీ కార్యాలయం' అనే శీర్శికన ఈనెల 20న సాక్షి పత్రికలో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు డీఎల్‌పీఓ వెంకటేశ్వర్లు శుక్రవారం గ్రామాన్ని సందర్శించి శిథిలావస్థకు చేరిన పంచాయతీ కార్యాలయాన్ని పరిశీలించారు. పంచాయతీరాజ్ అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా ప్రస్తుతం ఉన్న భవనం కూలిపోయేందుకు సిద్ధంగా ఉండటంతో కార్యాలయ నిర్వహణకు వీలు కాదని నిర్ధారించారు. పంచాయతీ కార్యాలయ నిర్వహణకు తాత్కాలికంగా గ్రామంలోని అద్దె ఓ అద్దె భవనాన్ని గుర్తించారు. పంచాయతీ కార్యాలయంలోని రికార్డులు, ఫర్నిచర్‌ను అద్దె భవనంలోకి తరలించారు. అనంతరం కార్యాలయ నిర్వహణపై పంచాయతీ కార్యాలయంలో అధికారులు సమీక్ష జరిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, పీఆర్ ఏఈ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రజావాణి' ని సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాసులు

మర్రిగూడ: ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ బక్క శ్రీనివాసులు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు సకాలంలో హాజరు కావాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జి.చినమునయ్య, ఏవో హేమలత, అధికారులు పాల్గొన్నారు.

కేతేపల్లి: ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు అందరూ పాల్గొని సమస్యలపై ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిస్తారని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే ఫ్లెక్సీకి పాలాభిషేకం

మునుగోడు: ఆక్రమణకు గురైన చేనేత సహకార సంఘం స్థలాన్ని తిరిగి చేనేత సహకార సంఘానికి అప్పగించేందుకు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి కృషి చేశాడని మునుగోడు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న తెలిపారు. ఈ మేరకు చేనేత సహకార సంఘం సభ్యులు, చేనేత కార్మికులు శుక్రవారం స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు చెర్కు సైదులు, మధు, కృష్ణ, గిరి తదితరులు పాల్గొన్నారు.



పాలాభిషేకం చేస్తున్న చేనేత కార్మికులు

ఎస్పీని కలిసిన డ్వాబ్ ప్రతినిధులు



ఎస్పీకి బొకే అందజేస్తున్న పానుగోటి చొక్కారావు

నల్లగొండ టూటౌన్ : జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన శరత్‌చంద్ర పవార్‌ను శుక్రవారం డ్వాబ్ ప్రధాన కార్యదర్శి పానుగోటి చొక్కారావు, వెంకటేశ్వర్‌రావు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో అంధులకు చేసిన సేవా కార్యక్రమాలు, వారి సమస్యల గురించి ఎస్పీకి వివరించారు.

ప్రధాని దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

మునుగోడు: యువత ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ప్రధాని మోదీ పూర్తిగా విఫలమయ్యాడని ఆరోపిస్తూ శుక్రవారం మునుగోడులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి, కాంగ్రెస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, నాయకులు జాల వెంకన్న యాదవ్, మిర్యాల వెంకన్న, బూడిద లింగయ్య యాదవ్, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, బొల్లం వెంకన్న, ఎండీ అన్వర్, నక్క వెంకన్న, సాగర్ల లింగస్వామి, పందుల సంపత్, శ్రీను, నకరకంటి యాదయ్య, దినేష్, పాలకూరి మహేష్ పాల్గొన్నారు.

గ్రూప్స్ అభ్యర్థుల సమస్యలు పరిష్కరించాలి

నల్లగొండ టౌన్ : గ్రూపు 1,2,3 అభ్యర్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ అనుమలు సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రూపు, 2,3 పోస్టులను పెంచాలన్నారు. పేపర్ లీకేజీతో నష్టపోయిన నిరుద్యోగులకు న్యాయం చేయాలన్నారు. సమావేశంలో మేడి కిరణ్, రవి, నాగయ్య, వినోద్, రాము, హనుమంతు, సైదులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

నార్కట్‌పల్లి: మండలంలోని గోపలాయపల్లి గ్రామంలో ఈనెల 26, 27 తేదీల్లో నిర్వహించనున్న బొడ్రాయి పండుగ ద్వితీయ వారోత్సవాల కరపత్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు దార యాదయ్య, మాజీ సర్పంచ్ గోసుల భద్రాచలం, నర్ర నర్సింహారెడ్డి, బెల్లి గణేష్, మచ్చ రాజు తదితరులు ఉన్నారు.



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వీరేశం